జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION




నిజామాబాద్ | గురువారం 1 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 207 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## అనుమతుల మాటున అక్రమ దందా

### సరిహద్దులు దాటుతున్నా కిమ్మనని అధికారులు

న్యూస్‌టుడే, జుక్కల్, బిచ్కుంద గ్రామీణం

# రెచ్చిపోయిన ఇసుక మాఫియా..

మంజీర నది ఇసుకకు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో బాగా డిమాండ్ ఉంది. దీంతో ఇక్కడి వ్యాపారులు ఇసుకను అక్రమంగా సరిహద్దులు దాటిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో ఉన్న బిచ్కుంద, జుక్కల్, మద్నూర్ ప్రాంతాల్లోని నిర్మాణాలకు అంటూ అనుమతులు తీసుకుంటున్నారు. అనంతరం పొరుగు రాష్ట్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వారికి ఈ ప్రాంత అధికారులు సహకరిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది.

మంజీర నది నుంచి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో బిచ్కుందలోని అయ్యప్ప స్వామి ఆలయం, బండారెంజల్, శెట్లూర్-ఖత్‌గావ్ గ్రామాల మధ్య తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో రెవెన్యూ, పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలి. అయితే ఆయా శాఖల సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడంతో ఇసుక సరిహద్దులు దాటుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరికొన్ని కేంద్రాల్లో విధుల్లో ఉంటున్న సిబ్బంది కొందరు.. ట్రాక్టర్ యజమానులు, వ్యాపారుల నుంచి ముడుపులు తీసుకుంటున్నారని, ఆ కారణంగానే ఇసుక సరిహద్దులు దాటుతున్నా కిమ్మనడం లేదన్న ఆరోపణలున్నాయి. యజమానులు, వ్యాపారులు కలిసి అధికారులకు ఒక్కో ట్రాక్టరుకు రూ.700 చొప్పున మామూళ్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది. మరో వైపు మన అవసరాలకు ఇసుక తవ్వుతుండటంతోనే భూగర్భజలాలు వట్టిపోయే ప్రమాదముంది. ఇతర రాష్ట్రాలకు కూడా ఇక్కడి నుంచే తరలిస్తుండటంతో భవిష్యత్తులో నీటికి ప్రమాద ఘంటికలు మోగే అవకాశముందని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ సరిహద్దులు దాటకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బిచ్కుంద మండలం పుల్కల్‌లో ఇసుక క్వారీ ఉంది. ఈ క్వారీ నుంచి సమీప ప్రాంతాలకే ఇసుకను తరలించాలి. అందుకు అధికారుల అనుమతి కూడా తీసుకోవాలి. కొందరు వ్యాపారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. వ్యాపారులు ఇసుక రవాణాకు అనుమతులు ఉన్న రోజుల్లో ఒక్క ట్రిప్పునకు అనుమతి తీసుకుంటున్నారు. దాని మాటున మూడు ట్రిప్పులను అక్రమంగా తరలిస్తున్నారు. అందులో కొన్ని ట్రిప్పులను మహారాష్ట్రలోని దెగ్లూర్, కర్ణాటకలోని ఔరాద్ తాలూకాకు పంపిస్తున్నారు. అనుమతులు ఉన్న రోజుల్లో ప్రతీ రోజు 10 నుంచి 20 ట్రిప్పుల ఇసుక ఆయా తాలూకాలోకి తరలుతోంది. ఇలా తీసుకెళ్తున్న ఒక్కో ట్రిప్పునకు రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు వసూలు చేస్తున్నారు.



## మాట తప్పని.. మడమ తిప్పని పోచారం!

### బైరాపూర్ 2బీహెచ్‌కే లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ

# బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవల తీరును పరిశీలించారు. కార్యాలయంలోని వివిధ రికార్డులు, దస్త్రాలు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, కార్యాలయ రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు సత్వర, మెరుగైన సేవలు అందించాలని సూచిం చారు. రెవెన్యూ శాఖలో ప్రజలకు సంబంధించిన సేవలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దరఖాస్తులను ఎప్పటిక ప్పుడు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు.

## నిజాన్ని నిర్భయంగా రాయాలి



- నైతిక విలువలను కాపాడాలి.
- జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

## వైభవంగా జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి: తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో బుధవారం జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.



# వైభవంగా జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి: తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో బుధవారం జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధానాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు, సాంకేతిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, ప్రభుత్వ పథకాల సమాచారం వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయి కిసాన్ మేళాలో వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, పంటల సాగులో పాటించాల్సిన శాస్త్రీయ విధానాలు, ప్రభుత్వ పథకాలు, రాయితీలు తదితర అంశాలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరించారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన 42 ప్రదర్శన శాలలను ఏర్పాటు చేశారు. వీటిని పెద్ద సంఖ్యలో రైతులు సందర్శించి, వివిధ పంటల సాగు విధానాలు, వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలు, అనుబంధ రంగాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజగౌడ్, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్, సుధాకర్, శ్రీనివాస్, అనంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ





జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవల తీరును పరిశీలించారు. కార్యాలయంలోని వివిధ రికార్డులు, దస్త్రాలు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, కార్యాలయ రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు సత్వర, మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో ప్రజలకు సంబంధించిన సేవలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, పారదర్శకంగా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో మాట్లాడిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ ద్వారా నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో కొనసాగుతున్న భూసేకరణ పనుల ప్రగతిని సమీక్షించి, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ దస్త్రాల పరిష్కారం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తాసిల్దార్ గంగ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, ఎంపీడీవో ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికి రూ.10.50 లక్షలు




ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** ప్రత్యేక చొరవతో నిధుల మంజూరు పూర్తయి మరమ్మతు పనులు ప్రారంభం తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కళాశాలలో అవసరమైన మరమ్మతులు, మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ. 10.50 లక్షల నిధులు మంజూరు చేయించారు. మంజూరైన నిధులతో చేపట్టిన మరమ్మతు పనులు పూర్తవడంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ బుధవారం కళాశాలను సందర్శించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడి కళాశాలలోని విద్యా సదుపాయాలు, విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలు, అవసరమైన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..! విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులు సౌకర్యవంత మైన వాతావరణంలో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి రూ. 10.50 లక్షల నిధులు మంజూరు చేయించి, మరమ్మతు పనులు పూర్తి చేయించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మేళాకు తరలి వెళ్లిన లింగంపేట రైతులు



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 30** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతిలో నిర్వహించే కిసాన్ మేళాకు,లింగంపేట్ మండలానికి చెందిన వివిధ గ్రామాల రైతులు భారీగా తరలి వెళ్లారు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన, అత్యాధునిక టెక్నాలజీ వినియోగం, నీటి సంరక్షణ వివిధ రకాల పంటలు సాగుపై అధికారులు శాస్త్రవేత్తలు సూచనలు చేయనున్నారు పరిస్థితులను అడిగి తెలుసుకుంటామని వివరించారు

## ఎస్టీ అభ్యర్థులకు పోలీసు ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ

**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 30** ఎస్సై పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్టీ అభ్యర్థులకు తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఉచిత శిక్షణ ఇవ్వనుంది ఈ శిక్షణకు మొత్తం 100 మంది అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు ఎంపికైన అభ్యర్థులకు రాతపరీక్షతోపాటు, ఫిజికల్ టెస్ట్ కు శిక్షణ అందించనున్నారు హైదరాబాద్ లోని పిఈటిసి లో శిక్షణ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు అభ్యర్థులు సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 9 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు,ట్ట్రిజూ:/ర్బసఎఎఅతీఎశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ ఈ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అభ్యర్థుల ఇంటర్/ డిగ్రీ మార్కుల ఆధారంగా ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు మరిన్ని వివరాలకు 040-27540104 ఈ నంబర్ను సంప్రదించవచ్చు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఫోన్ ద్వారా సమాచారం పొందవచ్చని అధికారులు తెలిపారు.

## కిష్టాపూర్‌లో డ్వాక్రా మహిళా సంఘం భవనానికి భూమిపూజ




సర్పంచ్ మానేవ్వా గంగొండ చేతుల మీదుగా ప్రారంభం

**బీర్కూర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కిష్టాపూర్ గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘం భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మానేవ్వా గంగొండ భూమిపూజ చేసి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాలకు శాశ్వత భవనం అందుబాటులోకి రావడం వల్ల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, మహిళా సంక్షేమ కార్యక్రమాలను సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల బలోపేతానికి గ్రామపంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనిధి, ఉప సర్పంచ్ అట్కారి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్



**బీర్కూర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కిష్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును సర్పంచ్ మానేవ్వా గంగొండ, ఏఎంసీ చైర్మన్ బాలమణి బుధవారం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించిన అనంతరం వారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రతపై వారు వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి చదువు, పాఠశాలలోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని సర్పంచ్, ఏఎంసీ చైర్మన్ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ అవగాహన

కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** పథకంపై మూడు రోజుల అవగాహన, దరఖాస్తుల నమోదు శిబిరాలు కామారెడ్డి జిల్లాలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అక్టోబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు సేవా సేతు అవగాహన, సౌకర్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ విద్యుత్ డివిజన్ కార్యాలయాల్లో ఈ శిబిరాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, నమోదు ప్రక్రియ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వినియోగదారులు శిబిరాల్లో దరఖాస్తులు నమోదు చేసుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రజలకు పథకానికి సంబంధించిన సమాచారం విస్తృతంగా చేరేలా పత్రికలు, సామాజిక మాధ్యమాలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాల్లో దండోరా, ప్రజా ప్రకటనలు తదితర మార్గాల ద్వారా శిబిరాల వివరాలను తెలియజేసి, అర్హులైన లబ్ధిదారులను శిబిరాలకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. శిబిరాలు నిర్వహించే ప్రదేశాలు: 1. కామారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్, 2. ఎల్లారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్, 3. బాన్సువాడ విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్ ఈ సందర్భంగా టీజీ రెడ్కో జిల్లా మేనేజర్, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ (ఆపరేషన్స్) మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ -- ఉచిత విద్యుత్ పథకాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం మార్చి 2027 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. అర్హులైన వినియోగదారులు కాలయాపన చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకుని పథకం ద్వారా లభించే ప్రయోజనాలను పొందాలని సూచించారు. అర్హులైన ప్రజలు ఈ మూడు రోజుల సేవా సేతు శిబిరాలను సద్వినియోగం చేసుకుని, సంబంధిత విద్యుత్ డివిజన్ కార్యాలయాల్లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# కృష్ణాజీవాడి అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తాం

రూ.10 లక్షలతో నిర్మించిన ఎస్ హెచ్ జి భవనం

ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్





**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** కృష్ణాజీవాడి గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరుస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. కృష్ణాజీవాడి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గ్రామానికి వచ్చినప్పుడు మహిళా సంఘాల సభ్యులు ఎస్ హెచ్ జి భవనం కావాలని కోరారని, వారికి ఇచ్చిన హామీ మేరకు భవనాన్ని మంజూరు చేయించి పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. తాడ్వాయి మండలంలోనే ఇది తొలి ఎస్ హెచ్ జి భవనం కావడం ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఈ భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు, సంఘాలకు సంబంధించిన రికార్డులు, పుస్తకాలు, సామగ్రిని భద్రంగా ఉంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళలకు ఇది కేవలం భవనం మాత్రమే కాకుండా ఐక్యత, ఆత్మవిశ్వాసం, అభివృద్ధికి వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.

**గ్రామ పంచాయతీ భవనానికి హామీ...!**

కృష్ణాజీవాడి గ్రామ సర్పంచ్ కోరిన మేరకు కొత్త గ్రామ పంచాయతీ భవనాన్ని కూడా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన భవనానికి బాత్రూమ్ సౌకర్యం లేకపోతే వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు.

**కృష్ణాజీవాడిలో రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులు పూర్తి...!**

తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కృష్ణాజీవాడి గ్రామానికి రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు మంజూరు చేసి పూర్తి చేసినట్లు మదన్ మోహన్ రావు తెలిపారు. అలాగే గ్రామానికి 30 ఇందిరమ్మ ఇళ్లుమంజూరయ్యాయని, వాటిలో గృహప్రవేశ కార్యక్రమాలకు కూడా తాను హాజరైనట్లు చెప్పారు. 36 కుటుంబాలకు రూ.13.70 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయంకృష్ణాజీవాడి గ్రామంలోని 36 కుటుంబాలకు మొత్తం రూ.13.70 లక్షల విలువైన చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా వైద్య చికిత్స కోసం ఇద్దరికి ఎల్ ఓ సి మంజూరైనట్లు చెప్పారు. వడ్లూరి సైలుకు రూ.1.50 లక్షలు, కుమ్మరి లక్ష్మికి రూ.4 లక్షలు ఎల్ ఓ సి ద్వారా మంజూరైనట్లు వివరించారు.

**86 కొత్త రేషన్ కార్డులు మంజూరు...!**

గతంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల సమస్యకు పరిష్కారం లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. కృష్ణాజీవాడిలో 86 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని అనేక కుటుంబాల్లో కొత్త సభ్యుల పేర్లు కూడా రేషన్ కార్డుల్లో చేర్చినట్లు చెప్పారు. దీంతో అర్హత కలిగిన కుటుంబాలు సన్నబియ్యం పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నాయని తెలిపారు.

**పెండింగ్ పనులను ప్రారంభించాలని ఆదేశాలు..!**

గ్రామంలో రూ.10 లక్షల సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు పెండింగ్‌లో ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. పనులు ఎందుకు ప్రారంభం కాలేదని అధికారులను ప్రశ్నించి, కాంట్రాక్టర్ స్పందించకపోతే నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు పని అప్పగించాలని ఆదేశించారు. 10 రోజుల్లోగా పనులు ప్రారంభం కావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పని ప్రారంభమైన వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులను కూడా వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**పేపర్ మీద మంజూరు ఉండటం కాదు..!**

గ్రౌండ్‌లో పని కనిపించాలి. పనులు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు నిరంతరం పర్యవేక్షించాలి అని ఎమ్మెల్యే సూచించారు.

**సర్పంచులు కీలక పాత్ర పోషించాలి....!**

గ్రామ అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని మదన్ మోహన్ అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీలకు అందుబాటులో ఉన్న నిధులను అభివృద్ధి పనులకు వినియోగించే అవకాశం ఏర్పడిందని తెలిపారు. కృష్ణాజీవాడి గ్రామానికి అవసరమైన మరిన్ని నిధులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మహిళలకు మరిన్ని సౌకర్యాలు, యువతకు అవసరమైన అవకాశాలు, గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కృష్ణాజీవాడి అభివృద్ధికి నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను. ప్రజలు కోరిన అభివృద్ధి పనులను దశల వారీగా పూర్తి చేయడానికి కృషి చేస్తాను అని ఎమ్మెల్యే మదన్ మోహన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాట తప్పని.. మడమ తిప్పని పోచారం!

బైరాపూర్ 2బీహెచ్‌కే లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ

**బీర్కూర్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** ఇచ్చిన మాటకు కట్టుబడి.. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అని స్థానిక నాయకులు పేర్కొన్నారు. బైరాపూర్ గ్రామంలో 2బీహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు.

**పేదల సొంతింటి కల సాకారం**

ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు 2బీహెచ్‌కే ఇళ్ల ద్వారా ప్రభుత్వం భరోసా కల్పించింది. ఇళ్ల నిర్మాణం పూర్తయిన అనంతరం లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేయడంతో వారి సొంతింటి కల మరింత సాకారమైంది. ఇంటి పట్టాలు చేతికి అందుకోవడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

**ఇచ్చిన హామీకి కట్టుబడి..**

పేదలకు గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని నాయకులు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆయన ముందుంటారని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. బైరాపూర్‌లో 2బీహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయడం గ్రామ ప్రజల్లో సంతోషాన్ని నింపింది. తమకు సొంత ఇల్లు రావడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు లబ్ధిదారులు పేర్కొన్నారు. ఇల్లు కేవలం నిర్మాణం మాత్రమే కాకుండా తమ కుటుంబాలకు భద్రత, భరోసా కల్పిస్తుందని తెలిపారు.

**అభివృద్ధికి నిరంతర కృషి**

బాన్సువాడ నియోజకవర్గంలో పేదలు, రైతులు, మహిళలు,



విద్యార్థులు తదితర వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృషి చేస్తున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులతో పాటు పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల విట్టల్, శశికాంత్, యమ రాములు, పండరి పటేల్, గొండ్ల శ్రీనివాస్, రాజు, గజేందర్, పండరి తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిజాన్ని నిర్భయంగా రాయాలి







నైతిక విలువలను కాపాడాలి.

జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** బాన్సువాడలో రెండు రోజుల పాటు కొనసాగిన జర్నలిస్టుల శిక్షణ తరగతులు ఘనంగా ముగింపు జర్నలిస్టులు సమాజంలో నైతిక విలువలను కాపాడుకుంటూ, నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాలకు చెందిన జర్నలిస్టుల కోసం తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో బాన్సువాడ ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతులు బుధవారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరయ్యారు.

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ..!**

"జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలి. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. జిల్లాలో సుమారు 500 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేశాం. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఇలాంటి శిక్షణ ఇవ్వడం ప్రశంసనీయం. దీని వల్ల జర్నలిస్టులు క్రైమ్, సివిల్, రెవెన్యూ వంటి అంశాలపై నైపుణ్యం సాధిస్తారు. ఏఐ ద్వారా వచ్చే సమాచారాన్ని ఒకటికి రెండుసార్లు వెరిఫై చేసుకున్న తర్వాతే వార్తలు రాయాలి, వాస్తవాలను నిర్ధారించడమే జర్నలిజం విలువను పెంచుతుంది" అని అన్నారు.



**మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....!**

జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాయాలి. పత్రికలు, టీవీ ఛానళ్లు, డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు చేరే వార్తలు వాస్తవాధారంగా, సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి. జర్నలిస్టులు కేవలం వార్తలకే పరిమితం కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వారధులుగా ఉండాలి. జర్నలిస్టులకు చట్టాలపై అవగాహన అవసరం. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం ను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ప్రస్తుతం, సోషల్ మీడియా వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో జర్నలిజంలో అనేక మార్పులు వస్తున్నాయి. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని నమ్మకుండా ఫ్యాక్ట్ చెకింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలి. ఆధునిక సాంకేతికతను వృత్తి నైపుణ్యం పెంచుకునేందుకు వాడుకోవాలి" అని సూచించారు. రెండు రోజుల పాటు తొమ్మిది మంది సీనియర్ జర్నలిస్టులు, ఎడిటర్లు వార్తా సేకరణ, రచన, నైతిక విలువలు, చట్టపరమైన అంశాలు, డిజిటల్ మీడియా, ఏఐ పై శిక్షణ ఇచ్చారని తెలిపారు. ముగింపు కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీపీఆర్వో, ఎన్ వై గిరి, మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, టీయూడబ్ల్యూజే-ఐజేయు జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరయ్యారు. శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30:(ప్రజా జ్యోతి )** బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి మండలం సబ్దల్‌పూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల అశోక్ మాట్లాడుతూ, సమాజంలో నిరంతరం ప్రజా క్షేమం కోసం అంగన్‌వాడీ టీచర్లు కృషి చేస్తున్నారని అన్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమం వారికి మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు మెంబర్ బత్తుల సాయికుమార్, 5వ వార్డు నెంబర్ జక్కుల అనసూయ, జక్కుల గణేష్, చింతల రాజు, బత్తుల గణేష్, వినోద్, ప్రణయ్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగంపేట మండలంలో ఉచిత వైద్య శిబిరం





**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 30**ఈరోజు గోకుల్ చౌరస్తా వద్ద ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు గారి ఆదేశానుసారం అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోకుల్ సాయిరాం యాదవ్ గారి అధ్యక్షతన సింధు హాస్పిటల్ అండ్ స్కిల్ జెన్ టెక్నాలజీ వారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎల్లారెడ్డి సీఐ గారు అదేవిధంగా లింగంపేట మండలం ఎమ్మార్వో గారు లింగంపేట మండల ఎస్సై గారు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో దాదాపుగా 350 పైచిలుకు మంది పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ కామారెడ్డి జోన్ చైర్మన్ గుండెల్లి ప్రవీణ్ యాదవ్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు వంజరి ఎల్లమయ్య టీపీసీసీ సెక్రెటరీ రఫీ యుద్దీన్ ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లింగంపేట్ సర్పంచ్ కౌడ రవీందర్ మండల జనరల్ సెక్రెటరీ డాక్టర్ బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ ఇసి సెల్ అధ్యక్షులు ఎన్ రామలింగం సోషల్ మీడియా ఇంచార్జ్ చాకలి కుమార్ పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# పోడు భూముల సమస్య పరిష్కరించాలని వినతి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30:(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ తండాలో ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం తండాకు చెందిన సుమారు 50 గిరిజన కుటుంబాలు ఎల్లారెడ్డి తహసీల్దార్ ప్రేమ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తాము తిమ్మాపూర్ తండాలో సంవత్సరాలుగా సర్వే నంబర్ 18/1 లోని భూములను సాగు చేసుకుంటున్నామని, ఆ భూములు రెవెన్యూ మరియు అటవీ శాఖ పరిధిలో ఉన్నాయని తెలిపారు. తమ భూముల విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా జాయింట్ సర్వే నిర్వహించి, అర్హత కలిగిన తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు త్వరితగతిన స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తండాకు చెందిన గిరిజన రైతులు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి





**నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**నస్రుల్లాబాద్ చౌరస్తా వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి మృతి చెందాడు. బాన్సువాడ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సైకిల్‌ను వెనుక నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కంశెట్టిపల్లి గ్రామానికి చెందిన గోసం గంధం లచ్చిరాం బుధవారం రాత్రి సైకిల్‌పై డి-765 జాతీయ రహదారి మీదుగా నస్రుల్లాబాద్ చౌరస్తా వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి బాన్సువాడ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సైకిల్‌పై ఉన్న లచ్చిరాం తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న నస్రుల్లాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సును పోలీసులు పరిశీలించారు. ఈ ఘటనపై నస్రుల్లాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బ్రహ్మాజీవాడి అభివృద్ధికి మరిన్ని నిధులు

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్
ప్రత్యేక చొరవతో సిద్ధులగుట్ట
దేవాలయానికి రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం.

**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి)** తాడ్వాయి మండలం బ్రహ్మాజీవాడి గ్రామంలో రూ.10 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మాజీవాడి గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

గ్రామ ప్రజలు తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యత అని, ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**రూ.15 లక్షలతో సీసీ రోడ్ల పనులు పూర్తి..!**

బ్రహ్మాజీవాడి గ్రామంలో ఇప్పటికే రూ.15 లక్షల విలువైన సీసీ రోడ్ల పనులు మంజూరు చేసి, పనులను పూర్తిచేశామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో మిగిలిన అవసరాలను కూడా దశల వారీగా పరిష్కరిస్తామని చెప్పారు.

**సిద్ధులగుట్ట దేవాలయానికి రూ.10 లక్షలతో సీసీ రోడ్డు..!**

బ్రహ్మాజీవాడి గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన;సిద్ధులగుట్ట దేవాలయానికి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.10 లక్షలు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నో ఏళ్లుగా గ్రామ ప్రజలు సిద్ధుల గుట్ట దేవాలయానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారని, వారి విజ్ఞప్తి మేరకు రోడ్డు పనులు ప్రారంభించామని చెప్పారు. సిద్ధులగుట్టకు ఈ రోడ్డు నిర్మాణం గ్రామ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చే దిశగా తొలి అడుగు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో దేవాలయానికి అవసరమైన ఇతర మౌలిక వసతులను కూడా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**86 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు...!**

బ్రహ్మాజీవాడి గ్రామంలో సుమారు 86 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే అర్హత కలిగిన కుటుంబాల్లో కొత్త సభ్యుల పేర్లను రేషన్ కార్డుల్లో చేర్చినట్లు చెప్పారు. రేషన్ కార్డుల ద్వారా అర్హత కలిగిన కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందుతున్నాయని తెలిపారు.

**19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు..!**





బ్రహ్మాజీవాడి గ్రామానికి మొదటి విడతలో 19 ఇందిరమ్మ ఇళు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వెల్లడించారు.

పేద, అర్హత కలిగిన కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.

**21 కుటుంబాలకు రూ.5 లక్షల సహాయం..!**

అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. బ్రహ్మాజీవాడి గ్రామంలోని 21 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మొత్తం రూ.5 లక్షల విలువైన ఆర్థిక సహాయం అందుతోందని పేర్కొన్నారు.

**రెగ్యులర్ బస్సు సౌకర్యం, బోర్ ఏర్పాటు..!**

గ్రామ ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుని బ్రహ్మాజీవాడికి రెగ్యులర్ ప్రభుత్వ బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

అలాగే గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని బోర్ మంజూరు చేసి ఏర్పాటు చేయించామని చెప్పారు.

**ఎస్ హెచ్ జి భవనం, బిటి రోడ్డు నిర్మాణానికి చర్యలు...!**

బ్రహ్మాజీవాడి గ్రామానికి అవసరమైన భవనం, బిటి రోడ్డు కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న లైన్‌మెన్ సమస్యను పరిష్కరించేందుకు డివిజనల్ ఇంజనీర్ అధికారితో మాట్లాడి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి..!**

బ్రహ్మాజీవాడి గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. గ్రామానికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, రవాణా, గృహ నిర్మాణం తదితర మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తామని చెప్పారు. సిద్ధులగుట్ట దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో ఉత్తమ ప్రతిభ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గిద్ద గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు జిల్లాస్థాయిలో అథ్లెటిక్స్ 60 మీటర్ల రన్ లాంగ్ జంప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు గిద్ద పాఠశాల ఉపాధ్యాయులు కన్నయ్య వ్యాయామ ఉపాధ్యాయుడు బల్గాం శ్రీనివాస్ కృషి మేరకు పాఠశాల విద్యార్థినిలు భావన, దివ్య, అక్షర, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.

## ఉచిత వైద్య శిబిరం

డాక్టర్ సురేష్ మెడికల్ ఆఫీసర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి)** అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో బుధవారం రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జ్వరంతో వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మలేరియా మరియు డెంగ్యూ పరీక్షలు చేశారు. మొత్తం 7 గురు జ్వర కేసులను గుర్తించి, వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. అదేవిధంగా రక్తపోటు రక్తంలో చక్కెర పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో కొత్తగా 7 హైపర్‌టెన్షన్ కేసులను గుర్తించి, వారికి చికిత్స ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం మరియు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. సురేష్, మెడికల్ ఆఫీసర్, రామారెడ్డి, ఏఎన్ఎం రుక్మిణి,ఆశ లు సునీత, గౌతమి పాల్గొన్నారు.




## పిట్లంలో ఘనంగా జుక్కల్ నియోజకవర్గ బంజారా కార్యకర్తల సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి)** మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ హయాంలోనే తండాల స్వయంపాలన కల సాకారం నాయకులు హాజరైన మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కామారెడ్డి పరిధిలోని జుక్కల్ నియోజకవర్గ స్థాయి బంజారా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పిట్లం మండల కేంద్రంలోని సీటీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే హాజరై, నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన బంజారా నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి బంజారా సంఘం నాయకులు, ముఖ్య కార్యకర్తలు మాట్లాడుతూ...! తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు తండా వాసుల సంక్షేమాన్ని ఎల్లప్పుడూ గుండెల్లో పెట్టుకొని, వారిని అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. “మా తండాల్లో మా రాజ్యం” అనే నినాదాన్ని నిజం చేస్తూ, వేలాది తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు.

?ప్రత్యేక గ్రామ పంచాయతీల ఏర్పాటు ద్వారా బంజారా






బిడ్డలే సర్పంచులుగా,వార్డు సభ్యులుగా ఎన్నికై తమ ప్రాంతాలను తామే పాలించుకునే రాజకీయ, స్వయంపాలన హక్కు లభించిందన్నారు. స్థానిక సంస్థల పాలనలో బంజారాలకు సముచిత భాగస్వామ్యం, ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే అభివృద్ధి ఫలాలు నేరుగా తండాల ముంగిటకు చేరాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో బంజారా సమాజం కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన, హక్కుల సాధన దిశగా జరిగిన కృషిని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడుతూ బంజారా కార్యకర్తలు, నాయకులు సమష్టిగా ఉంటూ సమాజ అభివృద్ధి కోసం, హక్కుల పరిరక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బంజారా ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు “జై బంజారా జై తెలంగాణ” అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

## పిట్లం చేనేత సహకార సంఘం సర్వ సభ్య సమావేశం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఎన్నికల అనంతరం నూతన పాలకవర్గం అధ్యక్షులు మర్గల వేణు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో అర్హత ఉండి నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకున్న చేనేత కార్మికులకు పింఛన్లు అందజేయాలని, కార్మికుల కుటుంబంలో ని 18 సంవత్సరాల నిండిన అర్హులకు సంఘంలో సభ్యత్వం కల్పించాలని, శిథిలావస్థకు చేరుకున్న సంఘం భవనం మరమ్మత్తులకు నిధులు విడుదల చేయాలని తీర్మానించడం జరిగింది. తీర్మానం కాపీలను చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిద్దిపేట కి పంపనున్నట్లు కార్యదర్శి సన్నపుల్ల దత్తత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లోక సంతోష్ కార్యవర్గ సభ్యులు చుక్కల తీర్థం శంకర్ గుర్రపు బాలరాజ్ గూడ నర్సింహులు, సభ్యులు మర్గల దయానంద్, గుర్రపు విట్టల్ గుర్రపు నారాయణ కర్రే రామ్మోహన్ పాల్గొన్నారు.

## లింగంపేట్ సర్పంచుల సన్మానం



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 30** డి పి ఎల్ ఓ సురేందర్ గారి పదవి విరమణ సందర్భంగా మన లింగంపేట సర్పంచులు ఆయనకి శాలువా కప్పి సన్మానం చేశారు, ఆయన చేసిన సేవలు మర్చిపోలేము అని ఆయన నిండు ఆరోగ్యంతో జీవించాలని వాళ్ళు కోరారు,

# జిల్లా స్థాయి హాకీ ఎంపికల్లో ప్రతిభకు పదును

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్-
17 బాలబాలికల హాకీ ఎంపికలు

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 17 సంవత్సరాల లోపు బాలుర, బాలికల హాకీ జిల్లా స్థాయి ఎంపికలు బుధవారం కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన ఈ ఎంపికలకు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరై తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల హాకీ నైపుణ్యం, ఆటతీరు, శారీరక సామర్థ్యం, క్రీడా ప్రతిభను పరిశీలిస్తూ ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. బాలురతో పాటు బాలికలు కూడా ఉత్సాహంగా పాల్గొని హాకీ క్రీడపై తమ ఆసక్తిని చాటుకున్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ వై. ఎల్లయ్య, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఈద శ్రీధర్, పీఈటీఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నోముల మధుసూదన్ రెడ్డి, టీజీపీఈటీఏ అధ్యక్షుడు స్వామి గౌడ్, మాజీ ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రసూల్, ఎస్‌జీఎఫ్ కమిటీ సభ్యుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజనేయులు, మానస, స్రవంతిలు ఎంపికల నిర్వహణలో



తమ సహకారం అందించారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, జట్టు భావన పెంపొందుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వారికి సరైన శిక్షణ, ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. హాకీ వంటి క్రీడల్లో విద్యార్థులు మరింతగా రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కామారెడ్డి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపికల సందర్భంగా పాఠశాల మైదానంలో క్రీడా వాతావరణం నెలకొంది. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో



పాల్గొనగా, ఉపాధ్యాయులు మరియు క్రీడా నిర్వాహకులు వారికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఎంపిక ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ప్రతిభ ఆధారంగా క్రీడాకారులను గుర్తించినట్లు నిర్వాహకులు తెలిపారు. నోముల మధుసూదన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్, జెడ్పీహెచ్‌ఎస్ గర్గుల్

# సరంపల్లి పాఠశాలను జిల్లా విద్యాధికారి పరిశీలన

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి
ఎఫ్ఎల్ఎన్ మౌఖిక, భాషా, గణిత సామర్థ్యాల పరిశీలన
పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజనంపై తనిఖీ





**కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల పరిధిలోని సరంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి శ్రీ మల్లికార్జున్ బుధవారం సందర్శించి పాఠశాలలోని విద్యా కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, ఎఫ్ఎల్ఎన్ ( కార్యక్రమం అమలు, పాఠశాల రికార్డుల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి విద్యార్థులను తరగతుల వారీగా పరిశీలించి వారి అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. ముఖ్యంగా తెలుగు, ఇంగ్లిష్, గణితం అంశాల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత అంశాలను గుర్తించడం వంటి అంశాలపై ప్రశ్నలు వేసి వారి స్పందనను తెలుసుకున్నారు.

### ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాల పరిశీలన

పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మౌఖిక భాషా సామర్థ్యాలు, చదవడం, రాయడం, సంఖ్యా పరిజ్ఞానం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను జిల్లా విద్యాధికారి పరిశీలించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన అందిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు.
రెండవ, మూడవ తరగతి విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన జిల్లా విద్యాధికారి వారి అభ్యసన స్థాయిని అంచనా వేశారు. విద్యార్థులు పాఠ్యాంశాలను ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారనే అంశాన్ని తెలుసుకున్నారు. తరగతి వారీగా విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, అవసరమైన చోట అదనపు బోధన అందించాలని సూచించారు.

### పాఠశాల రికార్డుల తనిఖీ

పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను కూడా జిల్లా విద్యాధికారి పరిశీలించారు. విద్యార్థుల హాజరు, మూల్యాంకన వివరాలు, ఎఫ్ఏ-1, ఎఫ్ఏ-2 మార్కుల నమోదు, ఎఫ్ఎల్ఎన్ బేస్‌లైన్ రిపోర్టులు తదితర వివరాలను పరిశీలించారు. మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని, రికార్డుల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పి టి ఎమ్) వివరాలు, ఏజీఆర్ మినిట్స్, విద్యార్థుల అభ్యసన పురోగతి రికార్డులు తదితరాలను పరిశీలించారు. తల్లిదండ్రులతో తరచూ సమావేశాలు నిర్వహించి విద్యార్థుల విద్యా పురోగతిపై చర్చించాలని సూచించారు.

### లైబ్రరీ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం రికార్డుల పరిశీలన

పాఠశాలలోని లైబ్రరీ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, విద్యార్థులకు అందించిన యూనిఫాంలకు సంబంధించిన రిజిస్టర్లను కూడా జిల్లా విద్యాధికారి తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్యా సామగ్రి వివరాలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న లైబ్రరీ పుస్తకాలు, విద్యా సామగ్రిని విద్యార్థుల అభ్యసనకు మరింతగా వినియోగించాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లు, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి అందుబాటులో ఉంచాలని సూచించారు.

### మధ్యాహ్న భోజనంపై పరిశీలన

పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా జిల్లా విద్యాధికారి పరిశీలించారు. భోజనం నాణ్యత, విద్యార్థులకు అందుతున్న విధానం, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### విద్యా ప్రమాణాల పెంపుపై సూచనలు

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నిరంతరం అంచనా వేస్తూ, వారి స్థాయికి అనుగుణంగా బోధనా విధానాలను అనుసరించాలని జిల్లా విద్యాధికారి ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో భాషా, గణిత సామర్థ్యాలు బలంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని, విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ అవసరమైన బోధనా చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ పాఠశాల సందర్శనలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కే. సాయి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్, ఉపాధ్యాయులు సుధారాణి, శరణ్య, సీఆర్‌పీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారూ

# కాంగ్రెస్‌కు షాక్: మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి గుడితండా గిరిజన నాయకులు



**మద్నూర్ సెప్టెంబర్ 30: ( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పిట్లం మండలం గుడితండాకు చెందిన పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలు, గిరిజన యువకులు మాజీ ఎమ్మెల్యే శ్రీ హన్మంత్ షిండే. ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే గారు మాట్లాడుతూ... కేసీఆర్ గారి హయాంలోనే తండాలు గ్రామ పంచాయతీలుగా మారి గిరిజనులకు నిజమైన ఆత్మగౌరవం, స్వయంపాలన దక్కాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ మోసపూరిత విధానాలను గమనించిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని స్పష్టం చేశారు. తమ ప్రాంత అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరినట్లు గిరిజన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిషన్ మేళాలో గోల్డెన్ మార్క్ ఉత్పత్తుల ప్రదర్శన






రైతులకు ఉత్పత్తులపై అవగాహన కల్పించిన సంస్థ ప్రతినిధులు
ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు వివరణ

**కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల కేంద్రంలోని కళాభారతిలో బుధవారం నిర్వహించిన కిషన్ మేళా రైతుల సందడితో ఉత్సాహభరితంగా కొనసాగింది. కామారెడ్డి మండలంతో పాటు జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు మేళాకు హాజరై వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక ఉత్పత్తులు, సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, రైతులకు ఉపయోగపడే వివిధ సేవలను పరిశీలించారు. మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లు రైతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గోల్డెన్ మార్క్ ప్రత్యేక డిస్ప్లే కిషన్ మేళాలో గోల్డెన్ మార్క్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రత్యేక డిస్ప్లే ఏర్పాటు చేశారు. ఈ డిస్ప్లేలో సంస్థకు సంబంధించిన వివిధ వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు పరిచయం చేశారు. కంపెనీ ప్రతినిధులు ఉత్పత్తుల వినియోగ విధానం, వాటి ప్రయోజనాలు, పంటల సాగులో వాటి ఉపయోగం తదితర అంశాలను రైతులకు వివరించారు. రైతులు ఉత్పత్తులను ఆసక్తిగా పరిశీలిస్తూ కంపెనీ ప్రతినిధులను పలు ప్రశ్నలు అడిగి వివరాలను తెలుసుకున్నారు.

### రైతులకు ఉపయోగకరమైన సమాచారం

వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు వివరించారు. పంటల సాగులో అందుబాటులో ఉన్న వివిధ ఉత్పత్తుల గురించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, వాటి వినియోగం, ప్రయోజనాలపై వివరించారు. ఒకే వేదికపై వివిధ వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించే అవకాశం కల్పించడం వల్ల రైతులకు ఉపయోగకరమైన సమాచారం లభించిందని పలువురు రైతులు పేర్కొన్నారు.
రైతుల నుంచి విశేష స్పందనకిషన్ మేళాకు వచ్చిన రైతులు గోల్డెన్ మార్క్ ఏర్పాటు చేసిన డిస్ప్లేను ఆసక్తిగా తిలకించారు. సంస్థకు సంబంధించిన ఉత్పత్తుల వివరాలను ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన ఉత్పత్తులను ప్రత్యక్షంగా పరిచయం చేయడం ద్వారా వాటిపై అవగాహన పెరిగిందని రైతులు తెలిపారు. ఇలాంటి మేళాలను మరింత విస్తృతంగా నిర్వహించడం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయంపై మరింత సమాచారం అందుతుందని అభిప్రాయపడ్డారు.

### పలువురు ప్రముఖుల పాల్గొనడం

ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏరియా సేల్స్ ఆఫీసర్ శ్రీకాంత్, లింగంపేట్ మండల సేల్స్ ఆఫీసర్ కృష్ణతో పాటు గోల్డెన్ మార్క్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ చిన్న సాయిలు, దుబ్బాక సంతోష్, చెట్టుకూరి అశోక్, సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు, డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో హాజరై కిషన్ మేళాను విజయవంతం చేశారు. రైతులకు వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న ఆధునిక ఉత్పత్తులు, సాంకేతిక పరిజ్ఞానం, సాగు విధానాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కిషన్ మేళా విజయవంతం కావడంతో నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

# యూనిఫామ్స్ నాణ్యతపై తీవ్ర అసంతృప్తి

ఇచ్చిన 20 రోజులకే ఊడిన బటన్లు..
సరిగా లేని స్టిచ్చింగ్
సైజులు సరిపోని దుస్తులు, షూస్..
విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
103 మంది విద్యార్థులుంటే 81 మందికే యూనిఫామ్స్
అందాయంటూ ఆరోపణలు
క్యాసంపల్లి, రాఘవపూర్‌లో
పాఠశాలలను పరిశీలించిన సర్పంచ్‌లు
జిల్లా వ్యాప్తంగా నాణ్యతపై అధికారులు
దృష్టి సారించాలంటున్న తల్లిదండ్రులు







**కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత యూనిఫామ్స్ నాణ్యతపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిధులు వెచ్చిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం యూనిఫామ్స్ నాణ్యత, స్టిచ్చింగ్, సైజుల విషయంలో పలు సమస్యలు ఎదురవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కామారెడ్డి మండల పరిధిలోని క్యాసంపల్లి, రాఘవపూర్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసిన యూనిఫామ్స్‌పై పలు ఫిర్యాదులు వెలుగులోకి వచ్చాయి. మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూనిఫామ్స్‌ను స్టిచ్చింగ్ చేసి విద్యార్థులకు అందజేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల దుస్తుల కుట్టు నాణ్యత ఆశించిన స్థాయిలో లేదని విద్యార్థులు చెబుతున్నారు. కొత్తగా అందజేసిన యూనిఫామ్స్ ధరించిన కొద్దిరోజులకే బటన్లు ఊడిపోవడం, కుట్టిన చోట్ల సరిగా లేకపోవడం, దుస్తులు సౌకర్యవంతంగా లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

### 20 రోజులకే బటన్లు ఊడిపోతున్నాయా?

విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేసిన సుమారు 20 రోజులకే కొన్ని దుస్తులకు బటన్లు ఊడిపోతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. దీంతో పాఠశాలకు యూనిఫామ్ ధరించి వెళ్లే సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుట్టు నాణ్యతపై కూడా విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న యూనిఫామ్ కావడంతో నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని తల్లిదండ్రులు అంటున్నారు. విద్యార్థులు ఏడాది మొత్తం ఉపయోగించుకునే విధంగా బలమైన వస్త్రంతో, నాణ్యమైన కుట్టుతో యూనిఫామ్స్ తయారు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.

### మహిళా సంఘాల స్టిచ్చింగ్‌పై ప్రశ్నలు

మహిళా సంఘాల ద్వారా యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయించడం వల్ల మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశం ఉన్నప్పటికీ, కుట్టు పనితీరు, నాణ్యతపై కచ్చితమైన పర్యవేక్షణ అవసరమని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. కేవలం దుస్తులు కుట్టించి పంపిణీ చేయడం కాకుండా, పాఠశాలలకు చేరే ముందు నాణ్యతను అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు. కుట్టు నాణ్యత సరిగా లేకపోతే విద్యార్థులు కొద్దిరోజులకే ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అందువల్ల నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని వారు కోరుతున్నారు. అవసరమైతే నైపుణ్యం కలిగిన టైలర్ల ద్వారా యూనిఫామ్స్ కుట్టించి అందించాలని కొందరు తల్లిదండ్రులు సూచిస్తున్నారు.

### సైజులు సరిపోక విద్యార్థుల అవస్థలు

యూనిఫామ్స్ విషయంలో మరో ప్రధాన సమస్య సైజులు. కొంతమంది విద్యార్థులకు దుస్తులు చిన్నగా, మరికొందరికి పెద్దగా ఉండడంతో సౌకర్యంగా ధరించలేకపోతున్నారని విద్యార్థులు చెబుతున్నారు. విద్యార్థుల వయస్సు, శరీర పరిమాణానికి అనుగుణంగా దుస్తుల సైజులను ముందుగానే గుర్తించి అందించాల్సి ఉండగా, కొన్ని సందర్భాల్లో సరైన సైజులు అందలేదనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.
చిన్నపిల్లలకు పెద్ద సైజు దుస్తులు, షూస్ రావడంతో అవి ఉపయోగించలేని పరిస్థితి ఏర్పడుతోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే సైజు మార్చి ఇవ్వాలని వారు కోరుతున్నారు.

### షూస్ కూడా సరైన సైజులో లేవంటూ ఫిర్యాదులు

ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన షూస్‌పై కూడా ఫిర్యాదులు వస్తున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలకు పెద్ద సైజు షూస్ అందడంతో వాటిని ధరించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు.
విద్యార్థుల పాదాల సైజుకు అనుగుణంగా షూస్ అందించాల్సి ఉండగా, సైజులు సరిపోకపోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యం పూర్తిగా నెరవేరడం లేదని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. సరిపోని షూస్‌ను వెంటనే మార్చి సరైన సైజు అందించాలని కోరుతున్నారు.

### 103 మంది విద్యార్థులుంటే 81 మందికే యూనిఫామ్స్?

మరోవైపు కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా యూనిఫామ్స్, షూస్ అందలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక పాఠశాలలో మొత్తం 103 మంది విద్యార్థులు ఉండగా కేవలం 81 మందికి మాత్రమే దుస్తులు, షూస్ అందినట్లు చెబుతున్నారు.
అయితే మిగిలిన విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్ ఎప్పుడు అందుతాయన్నది ప్రశ్నగా మారింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ముందుగానే యూనిఫామ్స్ సిద్ధం చేసి పంపిణీ చేయాల్సి ఉండగా, కొందరికి అందకపోవడంతో వారు సాధారణ దుస్తులతోనే పాఠశాలకు హాజరు కావాల్సి వస్తోందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.
క్యాసంపల్లి, రాఘవపూర్ పాఠశాలల్లో పరిశీలన
విద్యార్థుల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్, రాఘవపూర్ గ్రామ సర్పంచ్ ఎడ్ల వినీల నరేష్ ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసిన యూనిఫామ్స్, షూస్‌ను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందజేసే యూనిఫామ్స్ నాణ్యత విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సరైన సైజులు అందించడంతో పాటు నాణ్యతలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని వారు కోరారు.

### నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు అవసరం

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్, షూస్ అందించడం మంచి ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమమే అయినప్పటికీ, వాటి నాణ్యత, సైజుల విషయంలో సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. యూనిఫామ్స్ తయారీ నుంచి పాఠశాలలకు చేరే వరకు ప్రతి దశలో నాణ్యతను పరిశీలించాలి. పాఠశాలలకు చేరిన తర్వాత కూడా ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు యూనిఫామ్స్, షూస్‌ను పరిశీలించి విద్యార్థులకు పంపిణీ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

### జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి రాకుండా చూడాలి

కామారెడ్డి మండలంలోని కొన్ని పాఠశాలల్లో యూనిఫామ్స్ నాణ్యత, సైజులు, పంపిణీపై సమస్యలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఒకవైపు విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు పలు సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం, మరోవైపు అందజేస్తున్న యూనిఫామ్స్ విషయంలో నాణ్యత లోపాలు తలెత్తితే పథకం ఉద్దేశమే దెబ్బతినే అవకాశం ఉందని తల్లిదండ్రులు అంటున్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా దుస్తులు, షూస్ అందుతున్నాయా? సరైన సైజులేనా? కుట్టు నాణ్యత ఎలా ఉంది? బటన్లు, కుట్టు భాగాలు పటిష్టంగా ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు తనిఖీలు చేయాలని కోరుతున్నారు.
అక్టోబర్ 5లోగా రెండో విడత యూనిఫామ్స్ ఈ విషయంపై కామారెడ్డి ఏపీఎం శ్రీనివాస్‌ను వివరణ కోరగా, విద్యార్థులకు అందజేసిన యూనిఫామ్స్‌లో చిన్నగా, పెద్దగా లేదా లూజ్‌గా ఉన్నవి ఉంటే వాటిని సెట్ చేసి ఇస్తామని తెలిపారు. రెండో విడత యూనిఫామ్స్ స్టిచ్చింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేస్తామని వెల్లడించారు. అయితే ఇప్పటికే యూనిఫామ్స్ అందుకున్న విద్యార్థులకు ఎదురవుతున్న నాణ్యత, సైజుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. రెండో విడతలోనైనా నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా, విద్యార్థుల కొలతలకు అనుగుణంగా యూనిఫామ్స్ సిద్ధం చేసి అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### నాణ్యతపై అధికారులు దృష్టి సారించాలి

విద్యార్థుల అవసరాల కోసం ప్రభుత్వం అందజేస్తున్న యూనిఫామ్స్ పథకం సక్రమంగా అమలు కావాలంటే కేవలం పంపిణీ చేయడం మాత్రమే కాకుండా నాణ్యత, సరైన సైజు, పూర్తి స్థాయి పంపిణీ, కుట్టు పనితీరు వంటి అంశాలపై కూడా అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. కామారెడ్డి మండలంలో వెలుగులోకి వచ్చిన సమస్యలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# క్యాసంపల్లి తండాలో ఘనంగా శ్రీమంతం కార్యక్రమం







**పోషణ మాసం సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన**

**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి, పౌష్టికాహారాన్ని అందజేశారు. గర్భధారణ సమయంలో మహిళలు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**తల్లి ఆరోగ్యమే.. బిడ్డ ఆరోగ్యానికి పునాది**

గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లి ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఎదుగుదలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కార్యక్రమంలో వివరించారు. ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పాలు, గుడ్లు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. బాలింతలు కూడా ప్రసవం అనంతరం తగిన పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు శిశువుకు తల్లిపాలను అందించడం ద్వారా చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. ఈ సందర్భంగా క్యాసంపల్లి తండా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ కార్యక్రమానికి హాజరై గర్భిణీలకు శు భాకాంక్షలు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని పేర్కొన్నారు. గ్రామంలో మహిళలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కార్యక్రమ నిర్వాహకులు సూచించారు. చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణతో పాటు తల్లులకు అవసరమైన ఆరోగ్య, పోషకాహార సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. పోషణ మాసం సందర్భంగా గ్రామస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో పోషకాహారంపై మరింత అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుకన్య, సూపర్వైజర్, సీడీపీఓ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థుల తల్లులు, అంగన్‌వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార ప్రాధాన్యతను వివరించి, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించారు.

# బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు: పోచారం శ్రీనివాస్ రెడ్డి

**మద్నూర్ సెప్టెంబర్ 30:(ప్రజా జ్యోతి )** తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు మంగళవారం బాన్సువాడలోని డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు: పోచారం శ్రీనివాస్ రెడ్డి**

242 వీక్షణలు సంక్షిప్త సారాంశం తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు మంగళవారం బాన్సువాడలోని డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**ముఖ్య విషయాలు**

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో మరెక్కడా జరగలేదని పేర్కొన్నారు.మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దులకు సమీపంలో ఉన్న బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం ఎంతో ప్రయోజనకరమన్నారు.సీనియర్ జర్నలిస్టుల అనుభవాలను పంచుకోవడం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు.బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు: పోచారం శ్రీనివాస్ రెడ్డితెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు మంగళవారం బాన్సువాడలోని డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో మరెక్కడా జరగలేదని పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దులకు సమీపంలో ఉన్న బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం ఎంతో ప్రయోజనకరమన్నారు. సీనియర్ జర్నలిస్టుల అనుభవాలను పంచుకోవడం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు.ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రభావం, దాని ఆవిర్భావం, వార్తల విశ్వసనీయతపై జర్నలిస్టులు చర్చించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వార్తలు రాసేటప్పుడు వాస్తవాలను నిర్ధారించుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని కాపాడాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన హద్దులను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుగా పనిచేయడం కత్తి మీద సాము లాంటిదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను నిర్వహిస్తుంటే, జర్నలిస్టులు ప్రజాప్రతినిధుల పనితీరును ప్రజల ముందుకు తీసుకెళ్లే కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి మాట్లాడే



అంశాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రజాప్రతినిధులు తప్పు చేసినప్పుడు వాటిని ఎత్తిచూపే బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు.బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు: పోచారం శ్రీనివాస్ రెడ్డి242 వీక్షణలుసంక్షిప్త సారాంశంతెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు మంగళవారం బాన్సువాడలోని డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**ముఖ్య విషయాలు**

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో మరెక్కడా జరగలేదని పేర్కొన్నారు.మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దులకు సమీపంలో ఉన్న బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం ఎంతో ప్రయోజనకరమన్నారు.సీనియర్ జర్నలిస్టుల అనుభవాలను పంచుకోవడం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు.బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు: పోచారం శ్రీనివాస్ రెడ్డి.తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు మంగళవారం బాన్సువాడలోని డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో మరెక్కడా జరగలేదని పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దులకు సమీపంలో ఉన్న బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం ఎంతో ప్రయోజనకరమన్నారు. సీనియర్ జర్నలిస్టుల అనుభవాలను పంచుకోవడం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు.

**తాజా వార్తలు, అప్‌డేట్స్ అన్నీ మీ దగ్గర!**

రోజువారీ వార్తలు మీ ఇన్‌బాక్స్‌కి పొందండి

ఇప్పుడే చదవండి ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రభావం, దాని ఆవిర్భావం, వార్తల విశ్వసనీయతపై జర్నలిస్టులు చర్చించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వార్తలు రాసేటప్పుడు వాస్తవాలను నిర్ధారించుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని కాపాడాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ () వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన హద్దులను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. రెడ్డి కార్పొరేషన్‌కు పాలకవర్గం ఏర్పాటు చేయాలి: నాగార్తి చంద్రారెడ్డి తప్పక చదవండి రెడ్డి కార్పొరేషన్‌కు పాలకవర్గం ఏర్పాటు చేయాలి: నాగార్తి చంద్రారెడ్డి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుగా పనిచేయడం కత్తి మీద సాము లాంటిదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను నిర్వహిస్తుంటే, జర్నలిస్టులు ప్రజాప్రతినిధుల పనితీరును ప్రజల ముందుకు తీసుకెళ్లే కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి మాట్లాడే అంశాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రజాప్రతినిధులు తప్పు చేసినప్పుడు వాటిని ఎత్తిచూపే బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు.

తాజా వార్తలు, అప్‌డేట్స్ అన్నీ మీ దగ్గర!

రోజువారీ వార్తలు మీ ఇన్‌బాక్స్‌కి పొందండి

**ఇప్పుడే చదవండి ?**

వరదలు, కరువు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు సకాలంలో సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. పత్రికల ద్వారా ప్రజలకు అనేక విషయాలు తెలుస్తాయని, జర్నలిజం పవిత్రమైన వృత్తి అని అన్నారు. జర్నలిస్టులు తన బిడ్డలతో సమానమని పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఎల్ నినో ప్రభావంపై జర్నలిస్టులు రాసిన వార్తలను తాను చదివానని, జర్నలిస్టులు వార్తలు రాయడం తమ బాధ్యత కాగా, వాటిని చదివి తెలుసుకోవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు.

**శిక్షణలో అంశాలు**

శిక్షణ తరగతుల్లో భాగంగా, మంగళవారం ఉదయం సమాచార హక్కు చట్టం ()పై దిలీప్ రెడ్డి జర్నలిస్టులకు అవగాహన కల్పించారు. అనంతరం నేర వార్తలకు సంబంధించిన అంశాలపై గోవింద్ రెడ్డి శిక్షణ ఇచ్చారు. మధ్యాహ్నం సెషన్లో వార్తా కథనాలు, ప్రత్యేక కథనాల రచనపై దిశ ఎడిటర్ మార్కండేయ శిక్షణ అందించారు. అనంతరం ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, ఏ1, సోషల్ మీడియా అంశాలపై ముద్దం నరసింహ స్వామి జర్నలిస్టులకు అవగాహన కల్పించారు.పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, టీజీ ఆగ్రో మాజీ చైర్మన్ కాసుల బాలరాజు, కామారెడ్డి అధ్యక్షులు వీర మాచినేని రజనీ కాంత్, కౌన్సిల్ సభ్యులు సేపూరి వేణుగోపాల్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఏ. లతీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రాజేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు పట్నం శ్రీనివాస్, కార్యదర్శి బైరి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్ట్ కాలనీలో పర్యటన**

శిక్షణ తరగతులకు ముందు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడలోని జర్నలిస్ట్ కాలనీలో పర్యటించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం, కాలనీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల మీడియా అకాడమీ చైర్మన్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న 3వ వార్డు కౌన్సిలర్ కౌసర్ ఉన్నిసా రఫీక్

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ కౌసర్ ఉన్నిసా రఫీక్ తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.

గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 3వ వార్డులో శ్రీ రామ్ సేన ఆధ్వర్యంలో నిర్వహించే దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలకు రేకుల షెడ్డు నిర్మాణం కోసం రూ. 80,000 ఇస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం శ్రీ రామ్ సేన సభ్యులను పిలిచి రూ. 80,000 నగదును అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ రామ్ సేన సభ్యులు 3వ వార్డు కౌన్సిలర్ కౌసర్ ఉన్నిసా రఫీక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# కిసాన్ మేళాలో రైతులకు వ్యవసాయంపై విస్తృత అవగాహన





**వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన రైతులు**

**పంటల సాగు, ఎరువులు, విత్తనాల వినియోగంపై సూచనలు**

**కామారెడ్డి, రూరల్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల కేంద్రంలోని కళాభారతిలో బుధవారం నిర్వహించిన కిసాన్ మేళా రైతుల సందడితో విజయవంతంగా కొనసాగింది. కామారెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కిసాన్ మేళాలో పాల్గొన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను రైతులు ఆసక్తిగా పరిశీలించారు.ఈ సందర్భంగా కామారెడ్డి మండల వ్యవసాయ శాఖ ఏఈఓలు దేవేంద్ర, తేజస్విని, ప్రతిమ రైతులకు వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం, పంటల సంరక్షణ తదితర అంశాలపై అధికారులు వివరించారు.రైతులు పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని అధికారులు సూచించారు. పంటలకు అవసరమైన ఎరువులను శాస్త్రీయ పద్ధతిలో, భూసార పరీక్షల ఆధారంగా వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో నాణ్యత, ధ్రువీకరణ వంటి అంశాలను పరిశీలించాలని రైతులకు అవగాహన కల్పించారు.కిసాన్ మేళాలో రైతులు వ్యవసాయానికి సంబంధించిన తమ సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ పంటలకు సంబంధించిన సమస్యలు, సాగు పద్ధతులు, పంటల సంరక్షణపై రైతులు అధికారులతో చర్చించారు. రైతులకు అందుబాటులో ఉన్న వ్యవసాయ శాఖ సేవలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు విధానాల గురించి కూడా వివరించారు.

**రైతులకు ఉపయోగకరంగా కిసాన్ మేళా**

వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, నూతన సాగు పద్ధతులు, వ్యవసాయ ఉత్పత్తుల వినియోగంపై రైతులకు ఒకే వేదిక ద్వారా సమాచారం అందించడం కిసాన్ మేళా ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు మేళాలో పాల్గొని వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడంతో పాటు ప్రదర్శనలను పరిశీలించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సూచనలు, సలహాలను పాటిస్తూ ఆధునిక పద్ధతుల్లో సాగు చేపట్టాలని అధికారులు సూచించారు. వ్యవసాయ రంగంలో అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కిసాన్ మేళా రైతులకు వ్యవసాయంపై మరింత అవగాహన కల్పించడంలో ఉపయోగకరంగా నిలిచిందని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు దేవేంద్ర, తేజస్విని, ప్రతిమతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కిసాన్ మేళాలో పాల్గొన్న రాఘవపూర్ సర్పంచ్



**కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల కేంద్రంలో నిర్వహించిన కిసాన్ మేళా కార్యక్రమంలో రాఘవపూర్ గ్రామ సర్పంచ్ ఎడ్ల వినీలనరేష్, ఏఈఓ తేజస్విని, గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతులకు వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న ఆధునిక పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కిసాన్ మేళాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పంటల సాగు విధానాలు, పంటలలో తెగుళ్ల నివారణ, ఆధునిక వ్యవసాయ సాంకేతికత తదితర అంశాలపై అధికారులు వివరించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సర్పంచ్ ఎడ్ల వినీల నరేష్ పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతులు అందిపుచ్చుకొని అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సూచనలు, సలహాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఈఓ తేజస్విని మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు వ్యవసాయ శాఖ కృషి చేస్తోందన్నారు. పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా ఖర్చులను తగ్గించుకొని మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. కిసాన్ మేళా ద్వారా వివిధ అంశాలపై అవగాహన పొందినట్లు రాఘవపూర్ గ్రామ రైతులు తెలిపారు. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను గ్రామస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవపూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# గౌరారంలో విద్యార్థులకు బెల్టుల పంపిణీ



**గాంధారి, సెప్టెంబరు 30 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని గౌరారం కలాన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బెల్టులను పంపిణీ చేశారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా విద్యాశాఖ అందించిన బెల్టులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు విద్యార్థులకు అందజేశారు.ప్రభుత్వం అందించిన దుస్తులతోపాటు బెల్టులను ధరించి ప్రతిరోజూ పాఠశాలకు హాజరుకావాలని ప్రధానోపాధ్యాయుడు సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగుతూ విద్యపై శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, పెంటయ్య, గంగమని, నవనీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన





హెల్మెట్ ధరించాలి.. మైనర్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి

డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

పోలీస్ కళాబృందం

**కామారెడ్డి, రూరల్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కామారెడ్డి జిల్లా బస్టాండ్ ఆవరణలో బుధవారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మాటలు, పాటలు, కళారూపాల ద్వారా ప్రయాణికులకు పలు సూచనలు చేశారు.మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, గంజాయి, ఇతర డ్రగ్స్ సేవించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన సమాచారాన్ని 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే వస్తువులు, అనుమానాస్పద కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత**

ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కళాబృందం సూచించింది. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తదితర వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఫోన్‌కు వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, మోసపూరిత కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ నేరాల టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

**రోడ్డు భద్రతపై ప్రత్యేక సూచనలు**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.

**మహిళల భద్రతకు షీ టీమ్**

మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. షీ టీమ్ నంబర్: 8712686094కు సమాచారం అందించవచ్చని తెలిపారు. అదేవిధంగా బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులు తమ విలువైన వస్తువులు, బ్యాగులు, మొబైల్ ఫోన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. దొంగతనాలు, మోసాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి, యు. శేషారావు, కానిస్టేబుళ్లు ప్రభాకర్, సాయిలు మాటలు, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కామారెడ్డి షీ టీమ్ సభ్యులు పీసీ భూమయ్య, డబ్ల్యూపీసీ ప్రవీణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీవో 6ను వెంటనే అమలు చేయాలి.

అమలు కోసం స్పెషల్ స్క్వాడ్ ను నియమించాలి.

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతనాలు జీవో 6ను అమలు చేయాలని, జీవో నం.6 అమలుకై స్పెషల్ స్క్వాడ్ ను నియమించాలనీ డిమాండ్ చేస్తూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డీఆర్ఓ గీతకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, సుధాకర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మూడు కేటగిరీలుగా కనీస వేతనాలను ప్రకటించారన్నారు. ఆ వెలుగులో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1న గెజిట్ విడుదల చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం 14 వేల నుండి 20 వేల వరకు కనీస వేతనాలు ఉండాలన్నారు. ఈ జీవో ద్వారా కోటి మంది కార్మికులు లబ్ధి పొందుతున్నారని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కానీ ఆచరణలో ఇది అమలు కావడం లేదని ఆరోపించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ, మున్సిపల్, ఆశ, అంగన్వాడిల్లో ఇప్పటికీ ఈ జీవో అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి 6500 నుండి 12 వేల వరకు మాత్రమే వేతనాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వివిధ ప్రైవేటు, కార్పొరేట్ పరిశ్రమలు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు కూడా ఈ జీవో అమలు కావడం లేదన్నారు. వాస్తవానికి పెరుగుతున్న ధరలకు ఇస్తున్న వేతనాలకు పొంతనలేదని, జీవో 6 ప్రకారం ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు కూడా సరిపోవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఈ జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలని, ఈ జీవో అమలు కోసం ప్రత్యేక స్క్వాడ్ ను నియమించాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, సహాయ కార్యదర్శిలు బి.మల్లేష్, డి.కిషన్ కోశాధికారి సాయరెడ్డి జిల్లా నాయకులు మురళి, రాజేశ్వర్, రవి, లింగం, తారాచంద్, సుమలత, రాధా, సుమ, పద్మ, లింగం, గంగాధర్, రాజన్న, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ ఆర్డిఓ విజయకుమారి మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పేద ప్రజలకు టు బిహెచ్ కే లక్కీడ్రా ద్వారా ఎంపిక



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 30.** బోధన్ పట్టణంలోని 18వ.వార్డుకు చెందిన గీతపెద్ద శివలింగం అనే లబ్ధిదారునికి టు బిహెచ్ కే ఇల్లు మంజూరు అయినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి గారికి మరి మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మా లాంటి నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇచ్చినందుకు మా కుటుంబ సభ్యులం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారికి పాదాభివందనం చేస్తున్నామ్
మరియు 18. వార్డ్ కౌన్సిలర్ గారికి తెలియజేస్తున్నాను

## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు

ఆర్డీవో విజయ కుమారి మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల డ్రా ఎంపిక..



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 30.** బోధన్ పట్టణంలో అధికారుల సమక్షంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా పూర్తయింది. చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఎంఆర్ఓ, హౌసింగ్ ఈఈ మరియు కౌన్సిలర్ల పర్యవేక్షణలో వార్డుల వారీగా లాటరీ తీసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొత్తం 384 ఇళ్లకు గాను ప్రస్తుతం 294 ఇళ్లకు మాత్రమే డ్రా నిర్వహించగా, ఇందులో ఎస్సీలకు 17 శాతం, ఎస్టీలకు 6 శాతం, మైనార్టీలకు 12 శాతం మరియు ఇతరులకు 65 శాతం చొప్పున రిజర్వేషన్ నిబంధనల ప్రకారం కేటాయింపులు చేపట్టారు. ఇక మిగిలిన ఇళ్లను మున్సిపల్ కార్మికులతో పాటు జాతీయ రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితుల కోసం రిజర్వ్‌లో ఉంచినట్లు అధికారులు స్పష్టం చేశారు.

## భూపతి రెడ్డి.. ఎవరి చెవుల్లో పువ్వు పెడుతున్నావు

అర్సపల్లి ఆర్ వోబికి 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులే

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రం ద్వారా బిల్లులు విడుదల చేసి కేంద్ర ప్రభుత్వానికి బిల్లులు రైజ్ చేసిన 48 -72 గంటల్లో కేంద్రం నుంచి నిధులు విడుదల అవుతాయని, నిన్న విడుదలైన రూ.14.77 కోట్లలో రూ.13.65 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులేనని ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నావని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిల్లుల విడుదల కోసం రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను పలుమార్లు నేను కోరానని ఎంపీ అర్వింద్ అన్నారు. మాధవ్ నగర్ ఆర్ వోబివిషయంలో రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అదనపు నిధులకు పరిపాలనా అనుమతులు ఎవరు ఇప్పించాలి భూపతిరెడ్డి ఇప్పిస్తావా? లేదా? అనుమతులు రాకపోతే ఆర్ వోబి రెండో వైపు కాంట్రాక్టర్ పనులు కొనసాగించే పరిస్థితి లేదన్నారు. ప్రజలకు అవసరమైన ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కేంద్రం నుంచి నిధులు ఎలా తీసుకురావాలో మాకు తెలుసు. మాకు సలహాలు అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పని రాష్ట్ర ప్రభుత్వం చేయాలని, రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పరిపాలనా అనుమతులను వెంటనే ఇప్పించాలని అన్నారు. అనుమతులు ఇవ్వకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున పోరుబాట చేపడతామని, మాధవ్ నగర్ ఆర్ వోబి పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా పుట్టశ్రీనివాస్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పుట్ట శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలానికి చెందిన పుట్ట శ్రీనివాస్ గౌడ్ బీజేపీలో సీనియర్ నాయకులుగా ఉన్నారు. గతంలో వివిధ పదవులు నిర్వహించిన శ్రీనివాస్ గౌడ్ కు ఓబీసీ మోర్చాలో ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి, ఎంపీ అర్వింద్ ధర్మపురికి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ కు, బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## రైతుల సమస్యలపై పలు తీర్మానాలు



**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 30** ముప్కాల్ మండలం రెంజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో అధ్యక్షులు కోమటిశెట్టి గంగాధర్, జాక్క రాజేశ్వర్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను సంఘ కార్యదర్శులు రైతులకు చదివి వినిపించారు. సంఘం జమా-ఖర్చులు, ఆదాయ-వ్యయ వివరాలను సభలో వెల్లడించారు. అనంతరం రైతుల సమస్యలు, ఎరువుల సరఫరా తదితర అంశాలపై సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కొత్త ఎరువుల యాప్ రైతులకు, సొసైటీ సిబ్బందికి కష్టతరంగా ఉందని, దాని స్థానంలో గతంలో వినియోగించిన యాప్ ద్వారా ఎరువుల పంపిణీ చేపట్టాలని తీర్మానించారు. అలాగే ఎకరానికి ప్రస్తుతం కేటాయిస్తున్న రెండు యూరియా బస్తాలు సరిపోవడం లేదని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో రెండు బస్తాలు అందించాలని కోరారు. యూరియా రవాణా ఛార్జీలను తొలగించాలని, సన్న వడ్లకు ప్రభుత్వం తప్పనిసరిగా బోనస్ అందించాలని కోరుతూ తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ కోమటిశెట్టి గంగాధర్ మాట్లాడుతూ రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో సంఘం డైరెక్టర్లు కోమటిశెట్టి చింటూ, ఆకుల రమేష్, బుయ్య రాజన్నతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా సెక్రటరీగా రవీందర్ నియామకం



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 30** నిజామాబాద్ జిల్లాభీంగల్: భారతీయ జనతా పార్టీ జిల్లా దినేష్ పటేల్ కుల ధరి ఎంపీ అరవింద్ భారతీయ జనతా పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా సెక్రటరీగా, బీజేపీ యువమోర్చా సెక్రటరీగా రవీందర్‌ను నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పార్టీ పట్ల ఆయన చేస్తున్న సేవలు, యువతలో చురుకైన పాత్రను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.రవీందర్‌కు నూతన బాధ్యతలు దక్కడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## సొసైటీ ఆధ్వర్యంలో మహాజన సభ.



**రెంజల్, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని దూపల్లి, నీల గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మహాజన సభ నిర్వహించారు. ఈ మహాజనసభలో ఆదాయ, వ్యయాలను కార్యదర్శిలు చదివి వినిపించారు. దూపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్ను ఏర్పాటు చేయాలని సంఘం సభ్యులు తీర్మానించారు. కొందరు రైతులు సహకార సంఘం ఆధ్వర్యంలో మీసేవ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోచైర్మన్లుభూమా రెడ్డి, ఇమామ్ బేగ్ కార్యదర్శిలు రాందాస్, జీవన్,పల్లె సాయిలు, దనూరు గంగాధర్,రాజారెడ్డి, రాంరెడ్డి, కాశం సాయిలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ సా ర్వజనిక్ అధ్యక్షుడిగా గమరంపేట శ్రీను ఎన్నిక..



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 30..** బోధన్ పట్టణంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని బోధన్ పట్టణంలో సర్వాజనిక్ దుర్గాదేవి ఉత్సవ కమిటీ శ్రీ చక్రేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షుడిగా గమరంపేట శ్రీను ప్రధాన కార్యదర్శిగా ఆలూరు గంగాధర్ కోశాధికారి హరికాంత్ చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# కొత్తూర్ -బి చక్కెర కర్మాగారాన్ని వెంటనే ప్రారంభించాలి

**చెరకు రైతులకు టన్నుకు రూ.5,500 ధర నిర్ణయించాలి**
**మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం**




**జహీరాబాద్ :** జహీరాబాద్ నియోజకవర్గంలో సుమారు 25 వేల ఎకరాల్లో చెరకు సాగు.దాదాపు 10 లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి అవుతోందని ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో కొత్తూర్-బి వద్ద ఒకటి, మటూర్ వద్ద మరొకటిలి రెండు చక్కెర కర్మాగారాలు ఉన్నాయని, అయితే కొత్తూర్-బి వద్ద ఉన్న కర్మాగారం ప్రస్తుతం పనిచేయడం లేదన్నారు.మటూర్ వద్ద ఉన్న కర్మాగారం రోజుకు సుమారు లి3,000 టన్నుల చెరకును క్రష్ చేసే సామర్థ్యం కలిగి ఉందని స్థానిక అంచనాల ప్రకారం పేర్కొంటూ, అది 100 రోజులు పనిచేసినా సుమారు 3 లక్షల టన్నుల చెరకును మాత్రమే క్రష్ చేయగలదన్నారు. మటూర్ కర్మాగారం పరిధిలో రాయికోడ్, రేగోడు, వట్‌పల్లి మండలాలతో పాటు జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్, ఝరాసంగం, కోహీర్ మండలాల నుంచి కూడా చెరకు వస్తోందన్నారు. లిజహీరాబాద్ నియోజకవర్గం నుంచి సుమారు 2 లక్షల టన్నుల చెరకు మటూర్ కర్మాగారంలో క్రష్ అవుతుందని అనుకున్నా, మిగిలిన సుమారు 8 లక్షల టన్నుల చెరకు ఎక్కడికి వెళ్లాలి? అని నరోత్తం ప్రశ్నించారు. ఇప్పటికే ట్రైడెంట్ కర్మాగారం కార్యకలాపాలు నిలిచిపోవడంతో జహీరాబాద్ ప్రాంత రైతులు ఇతర ప్రాంతాలకు చెరకు తరలించాల్సి వచ్చినట్లు వార్తా నివేదికలు పేర్కొన్నాయి. ఈ పరిస్థితి మళ్లీ రాకుండా కొత్తూర్ కర్మాగారాన్ని వెంటనే ప్రారంభించడం అత్యవసరమని ఆయన అన్నారు. ఎన్నికల హామీని అమలు చేయాలి 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో మూసివేసిన చక్కెర కర్మాగారాలను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ నాయకత్వం హామీ ఇచ్చిందని నరోత్తం గుర్తు చేశారు. అధికారం లోని కి వచ్చారు 3 సంవత్సరాలు కదా వస్తున్నది కానీ ఇచ్చిన హామీ మర్చిపోయారు. చెరకు రైతులను వంచించారు. రైతులకు పెరుగుతున్న సాగు భారం ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా కురవడం, సాగునీటి కొరత ఎక్కువగా ఉండటం వల్ల చెరకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నరోత్తం తెలిపారు. కోతకు సిద్ధమైన చెరకు కర్మాగారానికి తరలించడంలో ఆలస్యం జరిగితే రైతులకు మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఒక టన్ను చెరకు పండించడానికి సుమారు రూ.3,500 వరకు ఖర్చు అవుతోందని పెరుగుతున్న సాగు వ్యయాలను దృష్టిలో పెట్టుకుని, నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకొని టన్ను చెరకు ధరను కనీసం రూ.5,500గా నిర్ణయించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల అయోమయాన్ని వెంటనే తొలగించాలి కొత్తూర్-బి కర్మాగారం ఈ సీజన్‌లో ప్రారంభమవుతుందా? లేదా? అనే అయోమయంలో రైతులు ఉన్నారు. ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా కర్మాగార యాజమాన్య ప్రతినిధులను, చెరకు రైతుల ప్రతినిధులను ఒకే టేబుల్‌పై కూర్చోబెట్టి స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలి అని నరోత్తం డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లుకొత్తూరు బి చక్కెర కర్మాగారాన్ని వెంటనే ప్రారంభించాలి. ఈ సీజన్‌లో రైతుల చెరకును సకాలంలో కొనుగోలు చేసి క్రషింగ్ చేయాలి. టన్ను చెరకు ధరను కనీసం రూ.5,500గా నిర్ణయించాలి. రైతులకు ముందుగానే కోత, రవాణా, క్రషింగ్ షెడ్యూల్ ప్రకటించాలి. ప్రభుత్వం, కర్మాగార యాజమాన్యం, రైతు ప్రతినిధులతో తక్షణ సమావేశం నిర్వహించి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. తక్కువ వర్షపాతం, సాగునీటి కొరతను దృష్టిలో పెట్టుకుని చెరకు పంటను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. జహీరాబాద్ చెరకు రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా కొత్తూర్ బి కర్మాగారం ప్రారంభంపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని, రైతులకు సరైన ధర సకాలంలో చెరకు కొనుగోలుకు హామీ ఇవ్వాలని వై. నరోత్తం కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్ శివకుమార్ రామచంద్రారెడ్డి ఈశ్వరప్ప శంకరయ్య స్వామిదాస్ మల్లేష్ పవన్ రాథోడ్ పాల్గొన్నారు.

# రైతులు విధిగా ఫార్మర్ ఐడి, క్రాప్ బుకింగ్ చేయించుకోవాలి







**పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల**

**భద్రాద్రి : వి రాములు.** రైతులు విధిగా ఫార్మర్ ఐడి, క్రాప్ బుకింగ్ లు విధిగా చేయించుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ సొసైటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతులకు డిజిటల్ అగ్రి కల్చర్ మిషన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే గుర్తింపు కార్డుకు విధిగా బుకింగ్ చేయించుకోవాలన్నారు. దీని వలన పి.ఎం. కిసాన్ నిధులు, రైతు భరోసా, పంట నష్టపరిహారం వంటి నగదు బదిలీలు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయన్నారు . రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూ॥లు బోనస్ పొందాలంటే పంట సాగు వివరాలు (క్రాప్ బుకింగ్) నమోదు చేయించుకోవాలన్నారు . రైతులు సకాలంలో రుణాలు చెల్లించి 3 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చు అని అన్నారు. రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కనగాల నారాయణ రావు, సామా జనార్ధన్ రెడ్డి, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, యర్రంశెట్టి మధుసూధన్ రావు, సి.ఇ.ఒ. జి. లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పనకు డిమాండ్

**గన్‌పార్క్ నుంచి రవీంద్రభారతి వరకు ఉద్యమ కళాకారుల ర్యాలీ**
**రవీంద్ర భారతీ ముట్టడి 300 మంది అరెస్ట్**





**వికారాబాద్ :** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన తెలంగాణ నిరుద్యోగ ఉద్యమ కళాకారులతో కలిసి ఈరోజు రవీంద్రభారతి ముట్టడి, వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళు లు అర్పించి, అనంతరం మీడియా ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మా డిమాండ్లను తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కళాకారులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, తెలంగాణ ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల్లో ఉద్యమ కళాకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గన్‌పార్క్ నుంచి రవీంద్రభారతి వరకు భారీ ర్యాలీ నిర్వహించిన కళాకారులు ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి విన్నవించు కోవడానికి శాంతియుతంగా కార్యక్రమం చేపట్టినప్పటికీ, పోలీసు శాఖ దౌర్జన్యంగా వ్యవహరించి సుమారు 300 మంది ఉద్యమ కళాకారులను అరెస్ట్ చేసి, నిర్బంధించి, బస్సుల్లో వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గమని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి, శ్రీ జూపల్లి కృష్ణారావు తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం తరపున ఉద్యమ కళాకారుల న్యాయమైన హక్కులను నెరవేర్చాలని, ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలు ఉల్లంఘిస్తూ, వారి సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తే భవిష్యత్‌లో మా కార్యాచరణ మరింత ఉధృతంగా ఉంటుందని తెలియజేస్తున్నట్లు వారు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కళాకారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలనీ వారు డిమాండ్ చేశారు. అర్హులైన తెలంగాణ ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తక్షణమే అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసి, తగిన చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మాకు ప్రజావ్యతిరేక, ఉద్యమ కారులను, నిర్లక్ష్యం చేసే ప్రభుత్వంను, నిరుద్యోగులను పట్టించుకోని పాలకులను ఎలా ఓడించాలో మాకు తెలుసనీ, మాకు న్యాయం జరగకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ను దింపటానికి మళ్ళీ కళ్ళకు గజ్జలు కట్టి, గలమెత్తి పాడి ఎన్నికల్లో ఓడిస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## స్వచ్ఛతా హీ సేవాలో రోడ్లు ఊడ్చిన మేయర్




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** స్వచ్ఛతా హి సేవ 2026 కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణ పరిసర ప్రాంతాల్లో నగర మేయర్ ఉమారాణి అధికారులు, సిబ్బందితో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. సఫాయి కర్మచారిలు, వ్యర్థాలను పికర్స్ కోసం కిట్లు? ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేశారు. పరిశుభ్రత, పారిశుధ్యం, ఆరోగ్యంపై అవగాహన, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశు భ్రత, పారిశుధ్యం గురించి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛత అనే అంశంపై డ్రాయింగ్ పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేయర్, డిప్యూటీ కమిషనర్,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న తాసిల్దార్ విటల్..



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 30.** బోధన్ మండలం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను తాసిల్దార్ విట్టల్ తెల్లవారుజామున మూడు గంటలకు సమయంలో పట్టుకున్నారు మరో ట్రాక్టర్ పరారైనట్లు తెలిపారు పట్టుబడిన టక్టర్ను కేసు నిమిత్తం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్కు అప్పజెప్పారు హంగార్ గలో అక్రమ ఇసుక దంపులను సీజ్ చేసి ప్రభుత్వ పనులను తరలిస్తున్నట్లు తాసిల్దార్ చెప్పారు

## అక్రమ ఇసుక రవాణా.. అధికారుల మౌనం ఎందుకు?




**ప్రియా జ్యోతి బోధన్ సెప్టెంబర్. 30.** సాలూర మండలం తగ్గేల్లి, మందర్నా ప్రాంతాల నుంచి ప్రతిరోజూ ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇసుక వాహనాల కారణంగా గతంలో పలువురు ప్రాణాలు కోల్పోయినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరిన్ని ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నెల రోజుల పాటు ఏకశిలా హాస్పిటల్ లో ఉచిత ఓపీ.. ప్రజలకు ఉచిత సీపీఆర్ శిక్షణ

**హనుమకొండ,** :యువతలోనూ గుండెపోటు ఘటనలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని ఏకాశిల ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆస్పత్రి ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ఉచిత ఓపీ సేవలు, ఉచిత సీపీఆర్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. రమేష్, మెడికల్ డైరెక్టర్, ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ విభాగం అధిపతి డాక్టర్ అసిఫ్ ఇక్బాల్ ఎస్కే, జనరల్ మేనేజర్ శ్రీదేవి మాట్లాడారు.గుండె సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు, సకాలంలో వైద్య సలహాలు తీసుకోవడం అవసరమని తెలిపారు.

## డీమార్ట్ సమీప జెఎస్ బేకరీలో నాణ్యత డొల్ల.. బూజు పట్టిన క్రీమ్ రోల్ వెలుగులోకి నాణ్యత లేని ఆహారంపై నిఘా ఏది?.. ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరుపై ఆగ్రహం

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీమార్ట్ సమీపంలో ఉన్న జెఎస్ బేకరీలో నాణ్యత లోపం వెలుగులోకి వచ్చింది. బేకరీలో కొనుగోలు చేసిన క్రీమ్ రోల్ బూజు పట్టి పాడై ఉండటంతో వినియోగదారుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు.

వినియోగదారుడు భూపతి నగేష్ తన గర్భిణీ భార్య కోసం ఎగ్ పఫ్‌తో పాటు క్రీమ్ రోల్‌ను కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లాడు. క్రీమ్ రోల్ ను తింటూ ఉండగా బూజు పట్టి పాడైపోయినట్లు గుర్తించాడు. దీంతో వెంటనే బేకరీ యాజమాన్యాన్ని ప్రశ్నించగా, సరైన సమాధానం ఇవ్వకుండా పొంతనలేని సమాధానాలు చెప్పారని తన భార్య గర్భిణీ కావడంతో

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967